TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

సంపుటి : 01 సంచిక : 273 | శనివారం జూన్ 7 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

# బిఆర్ఎస్ కాదు..అది డిఆర్ఎస్

» కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

» ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత

» యాదగిరిగుట్ట పర్యటనలో సీఎం రేవంత్ విమర్శలు



## అదో దెయ్యాల రాజ్యసమితి

భువనగిరి,జూన్6:
పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## హైదరాబాద్ లో నాలాలపై 4 నెలలపాటు స్పెషల్ డ్రైవ్ - హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్:
నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రసూల్‌పురా నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ తెలిపారు.



## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. తెలంగాణకు చెందిన మావోయిస్టు నేత మృతి



2 లో

## రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

– బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ,జూన్ 6:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది.



## బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు

సిద్దిపేట,జూన్ 6:

» ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
» కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
» ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
» ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



2 లో

## కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి తాత్సారం చేస్తే వదిలే ప్రసకక్తి లేదు

- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే
- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి

హైదరాబాద్,జూన్ 6
కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ..



## అప్పుడు మోసం చేసి.. ఇప్పుడు నాటకాలు

– మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో..

» బీఆర్ ఏఎస్ టైంలో ఏపీకి 1,254 టీఎంసీల కృష్ణా నీళ్లు
» ప్రతి రోజూ 3 టీఎంసీలు తరలించింది కేసీఆర్
» రాయలసీమ లిఫ్ట్ తెలంగాణకు మరణశాసనం
» ఆ ప్రాజెక్ట్ టెండర్లు పూర్తి అయ్యేవరకు కావాలనే అపెక్స్ కౌన్సిల్ కు వెళ్లలే
» జగన్ తో అలయ్ బలయ్ చేసుకొని జలదోపిడీకి సహకారం
» కాళేశ్వరం కట్టకుంటే కృష్ణా ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి
» బనక చర్లతో తెలంగాణకు అన్యాయంపై పోరాడుతం
» జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ రూల్స్ కు విరుద్ధం
» ఏపీ ఉల్లంఘనలు వివరిస్తూ కేంద్రానికి లేఖలు రాశాం

హైదరాబాద్:
బీఆర్ఎస్ నేతలు అప్పుడు కృష్ణా జలాల విషయంలో అన్యాయం చేసి.. ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ వాటా 724 టీఎంసీలు ఏపీకి వెళ్లాయని, బీఆర్ఎస్ హయాంలో అంతకన్న ఎక్కువగా 1,254 టీఎంసీ లు కృష్ణా నీళ్లను ఆంధ్రప్రదేశ్ కు తరలించారని ఆరోపించారు. ఇవాళ సెక్రటేరియట్ లో మంత్రి చిట్ చాట్ చేశారు.

## మెజార్టీ ఎమ్మెల్యేల తీరు బాగాలేదు: టీపీసీసీ చీఫ్



హైదరాబాదం:
మెజార్టీ ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు తమ పని తీరును బేరీజు వేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పలువురు ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకపోవడంతో కార్యకర్తలు నిరాశలో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకోవాల్సి న అవసరం ఉందన్నారు మహేష్ గౌడ్.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ రివ్యూ మీటింగ్‌లో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. 'మెజార్టీ ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదు..సరిద్దిద్దుకోవాల్సిన బాధ్యత వాళ్ళపై ఉంది. ఎమ్మెల్యేలు తమ పనితీరును బేరీజు వేసుకోవాలి. స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాల కోసం ఎమ్మెల్యేలు కృషి చేయాల్సిన అవసరం ఉంది' అని అన్నారు.

మిగతాద్ది 2 లో

## మైనర్ బాలిక పై అత్యాచారం కేసులలో నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

### - రూ 3900 జరిమాన

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు ) జూన్ 06 :**

జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను సామల్ల అరవింద్ (28) అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసులు కోర్టులో ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా,సాక్షులను విచారించిన న్యాయమూర్తి సుగాలి నారాయణ శుక్రవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 3,900 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ..సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి నిందితుడికి శిక్ష పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ మల్లేశం, సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణకుమార్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్,సిఎంఎస్ కానిస్టేబుల్ లు కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు

**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 06 :**

పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తంలి అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ లిపోలీస్ ఇంటలిజెన్స్ లో విధులు నిర్వహిస్తున్న కోయల్కర్ రమేష్ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా ఇంద్రసేన యూత్ సభ్యుడు మెట్ పల్లి మున్సిపల్ లో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బురం భాను చందర్ కి సమాచారం తెలుపగ భాను చందర్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.సామాజిక సేవలో ఎల్లప్పుడు ముందుండే భాను చందర్ ఏ సమయంలో అయిన ఎంత దూరం అయిన రక్తం అవసరం అని సమాచారం తెలపగానే వెంటనే స్పందించి ఇప్పటికి 18 సార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాను చందర్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,ఇంద్ర సేన యూత్ సభ్యులు, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, కోయల్కర్ రమేష్,మున్సిపల్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే

### - గ్రామాభివృద్ధికి కోటి రూపాయల నిధుల మంజూరు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :**


నిజామాబాద్ నియోజకవర్గంలోని రూరల్ మండలం సారంగాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ అభయాం జనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్థులు ఐకమత్యంతో హనుమాన్ ఆలయ నిర్మాణం చేపట్టిన తీరు అభినందనీయమైనది అని అన్నారు. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయుష్షు, ఆరోగ్యం, సుఖశాంతులతో ఉండాలన్నారు. మందిర నిర్మాణానికి కావలసిన ఇసుకను స్థానికులు కోరిన వెంటనే తాను ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి పరంగా ఇప్పటికే అనేక పథకాలు చేపట్టామని, అందులో భాగంగా సారంగాపూర్ గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, కోటిరూపాయల నిధులు విడుదల చేశామని పేర్కొన్నారు.ఇదే సందర్భంలో, సర్వే నంబర్ 101 భూమి సమస్య భూభారతి ద్వారా పరిష్కరించనున్నట్లు, అలాగే కొత్త రేషన్ కార్డులు మంజూరవుతున్నట్లు తెలిపారు. గ్రామంలో రోడ్డు సమస్యపై వచ్చిన వినతిని కూడా పరిశీలించామనీ, త్వరలోనే నిధులు మంజూరు చేసి రహదారి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.సారంగాపూర్ గ్రామానికి సంబంధించి ఏ సమస్య అయినా నేరుగా నా దృష్టికి తీసుకురావాలి. తగిన చర్యలు వెంటనే తీసుకుంటాను అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముప్పగంగారెడ్డి, రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మాజీ నరేష్, కాంగ్రెస్ నాయకులు కుంచపు నగేష్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

మొదటిపేజీ తరువాయి
మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే

# బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

మొదటిపేజీ తరువాయి
అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు- బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు.
65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు-బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. లేఖలు రాసి చేతులు దులుపుకుంటన్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టు-కొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

## తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు

మొదటిపేజీ తరువాయి
కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ- గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ- ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె-క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు- విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# అప్పుడు మోసం చేసి.. ఇప్పుడు నాటకాలు

మొదటిపేజీ తరువాయి
రాయల సీమ లిఫ్ట్ తెలంగాణకు మరణశాసనమని అన్నారు. ముచ్చుమర్రి ప్రాజెక్ట్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. ప్రతి రోజూ మూడు టీఎంసీల నీటిని తరలించేందుకు కేసీఆర్ సహకరించింది నిజమన్నారు. పదేండ్లు కేసీఆర్, హరీశ్ రావు ఇద్దరూ ఆంధ్రప్రదేశ్ కోసమే పనిచేశారని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతే ముచ్చుమర్రి, మల్యాల కట్టారని ఉమ్మడి రాష్ట్రం కన్నా ఎక్కువ కృష్ణా జలాలు ఏపీకి తరలిపోయాయని ఆరోపించారు. రాయలసీమ ప్రాజెక్టు టెండర్లు పూర్తయ్యే వరకు తెలంగాణ ప్రభుత్వం కావాలనే అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ కు వెళ్లలేదని అన్నారు. జగన్%-%కేసీఆర్ రహస్య ఒప్పందంలో భాగంగానే అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ కు వెళ్లలేదని ఆరోపించారు. జగన్ తో అలయ్ బలయ్ చేసుకొని జల దోపిడీకి సహకరించారని చెప్పారు. బనకచర్ల పై బీ ఆర్ ఎస్ నేతలు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బనకచర్ల అంతర్రాష్ట్ర జల విధానానికి విరుద్ధమని చెప్పారు. దీనిపై పోరాడుతామని స్పష్టం చేశారు.

**కిషన్ రెడ్డి, బండి కేంద్రాన్ని ఒప్పించాలె**




బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జీఆర్ఎంబీ( గోదావరి రివర్ మేనేజ్ మెంట్ బోర్డు), సీడబ్ల్యూసీ(కేంద్ర జలవనరుల సంఘం), అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు బనకచర్ల విరుద్ధమని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆపాలని కేంద్ర మంత్రి నిర్మాలాసీతారామన్ కు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాసినట్టు చెప్పారు.
తమకు ఏపీ నుంచి ఎలాటి ప్రతిపాదన రాలేదని, వస్తే అన్ని నిబంధనలూ పరిశీలిస్తామని మే నెలలో పాటిల్ తిరుగు సమాధానం ఇచ్చారని చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారన్నారు. కేంద్రం .. చట్ట విరుద్ధంగా ఏపీకి సహకరిస్తుందని తాము భావించడం లేదన్నారు. దీనిపై తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సెంట్రల్ గవర్న మెంట్ ను ఒప్పించాలని కోరారు.

**కాళేశ్వరం కట్టకుంటే..**

కాళేశ్వరం ప్రాజెక్టు కట్టకుంటే ఆ ఖర్చులతో కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడి హట్టి దగ్గర కాకుండా మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం వల్ల 68 వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చయ్యాయని అన్నారు. బనకచర్లపై తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు గోబెల్స్ రావు అని పేరు మార్చుకుంటే సరిపోతుందని ఫైర్ అయ్యారు. గోబెల్స్ బతికి ఉంటే వీళ్లను చూసి ఆశ్చర్యపోయేవారని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామ మరియు వార్డు పరిధిలో వివిధ శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అదేవిధంగా ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వివిధ శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో జర సర్వే నిర్వహించి, అనుమానిత కేసులకు ,చికిత్స అందించాలని, నీటి నిల్వలను గుర్తించి వాటిని తొలగించేలా గ్రామస్థాయి మరియు మునిసిపల్ అధికారులకు సమాచారం అందించాలని, నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని, క్లోరినేషన్ అందుబాటులో లేని ప్రదేశాల్లో






క్లోరిన్ మాత్రలను ప్రతి గృహంలో అందజేయాలని, క్లోరినేషన్ తర్వాత లాగ్ బుక్ లో ఎంటర్ చేసి తగు సూచనలు అందజేయాలని, ముఖ్యంగా గ్రామస్థాయిలో మరియు మున్సిపల్ పట్టణ వార్డు స్థాయిలో ప్రజలందరికీ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా విస్తృతంగా అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి పీఎస్సీ పరిధిలో రాపిడ్ రెస్పాన్సి టీం లను ఏర్పాటు చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, కీటక జనిత వ్యాధుల నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో కీటక జనత వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ లాంటివి ప్రబలకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నది వివరించారు. దోమల నియంత్రణపై అందరూ దృష్టి పెట్టి దోమలు పుట్టకుండా దోమలు పుట్టకుండా జాగ్రత్త పడాలని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి గుర్తించిన గృహం చుట్టూ 50 ఇల్లు ల వరకు దోమల మందు స్ప్రే చేయాలని కోరారు. ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఇంకా ఎపిడమాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ కుక్క కాటు వల్ల సంభవించే అనర్థాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను, చికిత్సను, వ్యాక్సినేషన్ పై వివరించారు. అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ సామ్రాట్ యాదవ్ మాట్లాడుతూ హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్, ఈ సంజీవని ,ప్లాలేటివ్ , వయోవృద్ధులకు అందించే ఆరోగ్య సేవలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశ%శీ%లో డిహెచ్ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు, గోవర్ధన్, వెంకట్ రవి, నిజాంబాద్ డివిజన్లోని అన్నిపీఎస్సీల వైద్యాధికారులు, సబ్ యూనిట్ అధికారులు, పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి వేదికలుగా రెవెన్యూ సదస్సులు

**- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**పినపాక (మన వెలుగు) జూన్ 06 :**
అశ్వాపురం : రెవెన్యూ,భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదస్సు కు వచ్చిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా?అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని,సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను,రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్



స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నా మని,భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అశ్వాపురం తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది ఏపీవో సీతారామయ్య, టి ఏ వెంకటేష్, ఎఫ్ ఏ రమేష్, సర్ఫ్ ఏ పీ ఎం సత్యనారాయణ, సీసీ సౌభారాణి,మరియు పంచాయతీ అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యమని

**- నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలి**

**- ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక వర్ని చౌరస్తా ఆర్ఆర్ రోడ్ పైన ర్యాలీ తీసి నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్య దేశంలో హింస ద్వారా దేనిని సాధించలేరని ఇప్పటివరకు మావోయిజం పేరుతో నక్సలైట్లు సాధించింది శూన్యమని ,ఈరోజు మన భారతదేశానికి స్వాతంత్రం అహింసా మార్గంలో వచ్చిందని ,మొన్నటికి మొన్న తెలంగాణ ఉద్యమం కూడా అహింసా మార్గంలోనే ప్రజాస్వామ్యబద్ధంగా సాధించుకున్న విషయం అందరికీ తెలిసిన విషయమే.మన రాష్ట్రంలోని కొంతమంది మేధావుల రూపంలో చలామణి అవుతున్న అర్బన్ నక్సలైట్లు యూనివర్సిటీలో చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థుల యొక్క అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారికి లేనిపోని మాటలు చెబుతూ అడవుల్లోకి వెళ్లేటట్టు ప్రోత్సహిస్తున్నారు . మావోయిజం మంచిది అని చెప్పే ఈ మేధావులు మరి వారి పిల్లల్ని అడవుల్లోకి పంపించకుండా అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకి పంపించి చనిపోయిన నక్సలైట్ల శవాల మీద పేలాలు ఏరుకునే రాజకీయం ఈ అర్బన్ నక్సలైట్లు చేయడం దౌర్భాగ్యమైనటువంటి.ఈరోజు ఎక్కడైతే మావోయిజం ఉందో అక్కడ రోడ్లు వేయలేని పరిస్థితి పాఠశాలలను కట్టలేని పరిస్థితి మంచి వైద్యం అందించ లేనటువంటి దౌర్భాగ్య పరిస్థితులు అనేకంగా ఉన్నాయి. ఎక్కడైతే నక్సలైట్ల ఉనికి లేదో అక్కడ నాణ్యమైన రోడ్లు, మంచి పాఠశాలలు, వైద్య సౌకర్యాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైనటువంటి విషయాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. నక్సలిజం కచ్చితంగా అభివృద్ధి నిరోధక సిద్ధాంతం.నక్సలైట్లు చెప్పే శాంతి చర్చలు ఏవైతే ఉన్నాయో కేవలం వారి యొక్క ఉనికి ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చినప్పుడే నక్సలైట్లు శాంతి చేర్చాలని పేరుతో అర్బన్ నక్సలైట్ల ద్వారా ప్రభుత్వాలకి రాయబారా లు పంపిస్తున్నారు. మరి కగార్ ఆపరేషన్ చేపట్టకు ముందు శాంతి చర్చల యొక్క మాట ఎందుకు మాట్లాడలేకపో యారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్ హంట్ కొనసాగింపే ఈ ఆపరేషన్ కగార్ .అడవిలో కెళ్ళిన ఏ వ్యక్తి కూడా ప్రాణాలతో ఉండే పరిస్థితి లేదు. కాబట్టి అడవుల్లోకి వెళ్లినటువంటి యువత ఎదురు కాల్పుల్లో మరణించడం గాని లేదా నక్సల్ చేతిలో ఇన్ ఫార్మర్ పేరుతో చంపబడడం కానీ జరుగుతున్న ఉదాహరణలు అనేకం. యూనివర్సిటీ లలో ఉన్న కొంతమంది మేధావులు చెప్తున్నట్టు అంబేద్కర్ జాన్ని మావోయిజాన్ని కలిపి ఈ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న విషయం మనందరికీ తెలిసిన విషయమే. అంబేద్కర్ ఈ దేశ పౌరులకి ఓటు హక్కును కల్పించడం ద్వారా మనల్ని పాలించే ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్యబ



ద్ధంగా ప్రజలు ఎన్నుకునేలా చేసి ప్రజల సమస్యలు తీర్చే విధంగా కత్యున్నతమైనటువంటి పార్లమెంటు ,అసెంబ్లీ సాక్షిగా అనేక సమస్యలు పరిష్కారమైనటువంటి విషయం మనమందరము చూస్తున్నదే.ఈ అంబేద్కర్ వాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం ద్వారా రాజ్యాధికారం రాదు కేవలం తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుంది అని చెప్పి నక్సలిజం ఏర్పడిన నాటి నుండి ఈనాటి వరకి అనేకమంది పౌరులను ఇన్ ఫార్మర్ల పేరుతో ,వర్గ శత్రువుల పేరుతో అదేవిధంగా పోలీసులను జవాన్లను మా సిద్ధాంతానికి అడ్డు వస్తున్నారని నెపంతో బాంబులు పెట్టి పేల్చి తునాతునకలు చేసి రాక్షసానందం పొందినటువంటి మావోయిజం ఈరోజు అమరులైనటువంటి కుటుంబాలలోని పిల్లలు తండ్రి లేక ఎన్ని బాధలు పడుతున్నారో మనమందరం చూస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో నక్సలైట్లు (మావోయిస్టులు) రైళ్లు, బస్సులు వంటి ప్రజా రవాణా వాహనాలను లక్ష్యంగా చేసుకుని అనేక విధ్వంసక చర్యలు చేపట్టారు. ఈ చర్యలు ప్రధానంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడానికి, భయాందోళనలు సృష్టించడానికి, లేదా పోలీసు బలగాలపై ప్రతీకార చర్యలుగా జరిగాయి. రైళ్లపై దాడులు

**1990 అక్టోబర్ :-**
హైదరాబాద్ సమీపంలో ఒక ప్రయాణికుల రైలు బోగీని నక్సలైట్లు తగలబెట్టారు, ఈ ఘటనలో కనీసం 60 మంది మరణించారు, 20 మందికి పైగా గాయపడ్డారు.

**2011 ఫిబ్రవరి 23 :-**
కరీంనగర్ జిల్లా కేశముద్రం వద్ద కాజీపేట-మంగూరు ప్యాసింజర్ రైలు బోగీని ప్రో-తెలంగాణ ఉద్యమకారులు తగలబెట్టారు.

**బస్సులపై దాడులు 2002 నవంబర్ 18 :-**
వరంగల్ జిల్లా చింతగూడం వద్ద పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆర్టీసీ బస్సును పేల్చారు, ఈ ఘటనలో 20 మంది మరణించారు, 16 మంది గాయపడ్డారు.

**2005 జూలై 1 :-**
హైదరాబాద్ సమీపంలోని చౌటుప్పల్ వద్ద మావోయిస్టులు ఐదు ఎస్సార్ టి సి బస్సులను తగలబెట్టారు, మరో మూడు బస్సులను ధ్వంసం చేశారు. ఈ చర్యలు జనశక్తి నాయకుడు రియాజ్ ఎన్కౌంటర్లో హత్యకు ప్రతీకారంగా జరిగాయి.

2018 మార్చి 5 : ఛత్తీస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టి ఎస్ ఆర్ టి సి) బస్సును మావోయిస్టులు తగలబెట్టారు.బస్సు ప్రయాణి కులను కిందికి దింపిన తర్వాత వాహనాన్ని తగలబెట్టారు.

2022 ఏప్రిల్ 24 : - ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దులోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో హైదరాబాద్కు వెళ్తున్న బస్సును మావోయిస్టులు తగలబెట్టారు. ప్రయాణికులు బస్సు నుండి దిగేందుకు నిరాకరించగా, మావోయిస్టులు బస్సును తగలబెట్టారు, ఈ ఘటనలో కొంతమంది ప్రయాణికులు స్వల్ప గాయాలపాలయ్యారు. ఈ విధ్వంసక చర్యలు ప్రజల భద్రతకు ముప్పుగా మారాయి. ప్రభుత్వం ఈ ఘటనలను నియంత్రించేందుకు ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసి, నక్సలైట్ ఉద్యమాన్ని నియంత్రించడానికి చర్యలు చేపట్టింది. మావోయిస్టులు శాంతి చర్చలు జరపాలనే డిమాండ్ కంటే తుపాకులు వదిలేసి ప్రభుత్వా నికి లొంగిపోయి,ఒక పార్టీని ఏర్పాటు చేసుకొని ప్రజాస్వా మ్యబద్ధంగా ఎలక్షన్లో నిలబడి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తీసుకోవాల్సిందిగా యావత్ భారత దేశ సమాజం విజ్ఞప్తి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వంజరి బాలకృష్ణ ప్రేమ్ కుమార్ ప్రణీత్ సన్నీ మున్నా నరేందర్ దుర్గా దాస్ రాజు దినేష్ వాసు ఈశ్వర్ లక్కీ రంజిత్ విష్ణు అంబరీష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి వివాహ శుభకార్యంలో పాల్గొన్నారు.మోపాల్ మండలంలోని బోర్గం (పి) గ్రామంలో ఏర్పాటు చేసిన మోటాటి రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన నిజామాబాద్ మాజీ ఎంపీపీ యాదగిరి కుమారుని వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నూతన దాంపత్యం ఆనందంగా సాగాలని కోరుకుంటూ శుభాకాం క్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వెంట నిజామాబాద్ మార్కెట్ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,పి సీసీ డెలికెట్ శేఖర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచిటి గంగాధర్, పోలసాని శ్రీనివాస్, మునిపల్లి సాయి రెడ్డి, నవీన్ గౌడ్, తార చంద్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఆలయాలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :**
హిందూ ఆలయాల పరిరక్షణ మనందరి బాధ్యత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలో శుక్రవారం జరిగిన పలు దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో నిజామాబా ద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ ఆలయాలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత. ఇలాటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని,దేవాలయాల సందర్శన ద్వారా పిల్లలకు మన సాంస్కృతిక విలువలను తెలియజేయాలని సూచిం చారు. ఆలయాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు.





# గంజాయి స్మగ్లింగ్ కేసులో ఒకరు అరెస్ట్

**- 132 కిలోల గంజాయి స్వాధీనం.**

**పినపాక (మన వెలుగు) జూన్ 06 :**
అశ్వాపురం: యువతను మత్తులో ముంచే గంజాయి దందా ప్రభుత్వం ఎంత నిఘ పెట్టి ఉక్కు పాదం మోపాలనుకున్న గంజాయి స్మగ్లర్స్ మాత్రం తమ దందాకు కొత్త కొత్త మార్గాలు ఎంచుకుంటున్నారు అందులో భాగంగానే ఈరోజు అశ్వాపురం మండల సీఐ అశోక్ రెడ్డి సూచనల మేరకు ఎస్సై మధు ప్రసాద్ తన సిబ్బందితో సీతారామ కెనాల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో వెనక సీటులో 132 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని.దీని విలువ సుమారు 66 లక్షల వరకు ఉంటుందని ఈ గంజా యి చింతూరు నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ కు తరలిస్తు న్న పల్లెపు పరశురాములు అని సిద్దిపేట జిల్లాకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అశ్వాపురం సబ్ ఇన్స్పెక్టర్ మధు ప్రసాద్ తెలిపారు.



# పోగొట్టుకున్న సెల్ఫోన్ ను అందజేసిన కరీంనగర్ రూరల్ సిఐ

**కరీంనగర్ రూరల్ (మన వెలుగు) జూన్ 06 :**
పోలీసులు కాశి పాక భరత్ ఇరుకుల్ల గ్రామానికి చెందిన యువకుడు జనవరి 26వ తేదీన తన సెల్ ఫోను కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తన సిబ్బంది విశ్వతేజ కానిస్టేబుల్ ద్వారా తెలుసుకొని ఆ ఫోను మంచిర్యాలలో ఉన్నట్లుగా సాంకేతిక పరిజ్ఞానంతో తెలుసుకొని శుక్రవారం ఆ సెల్ ఫోన్ ను భరత్ అనే వ్యక్తికి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ ఫోనును తొందరగా కనుకున్న కానిస్టేబుల్ విశ్వతేజను సిఐ నిరంజన్ రెడ్డి



# భవిష్యత్ భద్రత కొరకే ఇన్సూరెన్సులు

- ఈ శ్రమ్ కార్డు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగం
- ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 06 :** భవిష్యత్ భద్రత కొరకే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులందరికీ ఇన్సూరెన్సులు చేయించినట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఇ-శ్రమ్ కార్డ్ చాలా ఉపయోగం,దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారు. వీరికి పి ఎఫ్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవు. ఏళ్ల తరబడి అదే పనిచేస్తున్నా గ్రాడ్యుటీ అంటేనే తెలియదు. ఇటువంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం, వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే ఈ ఇ-శ్రమ్ కార్డ్ అని అన్నారు దీని ద్వారా కార్మికులు దురదృష్టవశాత్తు ప్రమాదానికి లోనై పాక్షిక వికలాంగులుగా మారితే లక్ష, మరణం సంభవిస్తే 2 లక్షల వరకు బీమా లభిస్తుంది అని అన్నారు.కేవలం ఇన్సూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు, పనిముట్లు, కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కింద అందుకోవచ్చు అని, కార్మిక శాఖ నిర్వహిస్తున్న ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులు కాబట్టి టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రింట్ మీడియా సభ్యులందరికీ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

# 24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఇష్యూ

- సి సి ఎస్ పోలీసులు పోలీస్ కమిషనర్ వెల్లడి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :** కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న టువంటి పాత నేరస్థుడిని పట్టుకున్నట్టు నిజామాబాదు సి.సి.ఎస్ ఎసిపి నాగేంద్ర చారి తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దేగ్లూర్ తాలూకా ఖానాపూర్ గ్రామానికి చెందిన బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్ల బాబు అరెస్టు చేసినట్లు తెలిపారు. బబ్లూ కోసం పోలీసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎంత గాలించినా చిక్కడం లేదు. బబ్లూ పై ఇప్పటి వరకు 24 వారెంట్లు ఇష్యూ కావడం కాగా నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కు సమాచారం రాగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాదు సి.సి.ఎస్ పోలీసులు బబ్లూను చాకచక్యంగా పట్టుకొని కామారెడ్డి పోలీసు వారికి అప్పగించారు. పాత నేరస్తుడుని పట్టుకోవడంలో నిజామాబాద్ సిసిఎస్ ఏసిపి కె. నాగేంద్ర చారి, సీసీఎస్ సీఐ సురేష్ లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య అభినందించారు.

# నవోదయ విద్యాలయం తరగతులకు ఆటంకాలు ఉండొద్దు

- మరమ్మతు పనులను శరవేగంగా పూర్తి చేయాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :** నిజామాబాద్ జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ ఏడాది నుండే తరగతులను నిర్వహించనున్న దృష్ట్యా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల ఆవరణలోని భవన సముదాయాలలో తాత్కాలికంగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం డైట్ కాలేజీని సందర్శించి, తరగతుల నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో జవహర్ నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశాలు చేపట్టి తరగతులను నిర్వహించడం జరుగుతుందని, రెండు సెక్షన్లలో 80 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందుతారని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఎంపిక చేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. తాత్కాలిక భవనాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను శరవేగంగా జరిపించాలని, నూతన విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యే నాటికి, ఈ నెల 12వ తేదీ లోపు పనులను పూర్తి చేయించాలని సూచించారు. లీకేజీలు లేకుండా మరమ్మతు పనులను నాణ్యతతో జరిపించాలని, చెత్తాచెదారం, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి భవన సముదాయాలను పరిశుభ్రం చేయించాలని అన్నారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు జవహర్ నవోదయ విద్యాలయం డైట్ కళాశాల ప్రాంగణంలోని భవన సముదాయాల్లోనే కొనసాగనున్న నేపథ్యంలో, మరమ్మతు పనులు పక్కాగా జరిపించి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, జవహర్ నవోదయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యోహన్నన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్సీ కవిత



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :** నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సందడి చేశారు. మండలం లో సాటాపూర్ గ్రామంలో సీతారామాలయం లో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం గ్రామస్థులు కవితకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కవిత ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

# బక్రీద్ పండగ సందర్బంగా భద్రత ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ





**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు ) జూన్ 06 :** నేడు జరగబోయే బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ తరపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో ,మసీదులు, మార్కెట్ ప్రాంతా లు,టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవా ణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాల న్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్, మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# యోగాతో ఆరోగ్యం మరియు సాధారణ ప్రసవాలు




- 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని హర్ దిన్ యోగగా జరుపుకోవాలి.

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06** 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాన సారం జిల్లా సమీకృత కార్యాలయం ప్రాంగణంలో (జిల్లా కలెక్టరేట్ ) ఈ రోజు జిల్లా అధికారులకు, ఉద్యోగులకు అందరికి యోగ శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగింది.జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జె . గంగదాస్ మాట్లాడుతు ఒక భూమి ఒక ఆరోగ్యము యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ,ఉద్యోగుల మానసిక ఒత్తిడి నివరణకు యోగ చక్కటి మార్గమని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ జిల్లాలో 16 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రతి రోజు ఉచిత యోగా శిక్షణ పురుషులకు, మహిళలకు ఉదయం సాయంత్రం నేర్పించ బడుతుందని , నిత్య జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించి, గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ అవడానికి తోడ్పడుతుందని చెప్పారు . యోగ వైద్యులు డాక్టర్ తిరుపతి యోగ శిక్షకులచే సామూహిక యోగ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రాజు ,డాక్టర్ సామ్రాట్ యాదవ్, డిపిమ్ వందన, డాక్టర్ వెంకటేష్, డిహెచ్ఈ లు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ ఆయుష్ పారా మెడికల్ సిబ్బంది పురుషోత్తం,



ఉమా ప్రసాద్, స్వాతి, రమేష్, భిక్షపతి , యోగ శిక్షకులు నమ్రత, సంగీత , విజయభాస్కర్, రాజేందర్ మరియు అన్ని జిల్లా కార్యాలయాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. 21 జూన్ 2025 శనివారం రోజున జరుపుకోబోవు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని హర్ దిన్ యోగ - హర్ ఘర్ యోగ నినాదం తో ప్రతి ఇంటికి యోగా ని తీసుకెళ్లాలని, ప్రజలు,విద్యార్థులు, ఉపాధ్యాయు లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించాలి

- దాశరథి చరిత్ర కాపాడుకోవాలి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :** దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం విస్మరిస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ ఖిల్లా జైలులో దాశరథి కృష్ణమాచార్యులు శిక్ష అనుభవించిన బ్యారక్ ను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. "దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం విస్మరిస్తుంది. దాశరథి తెలంగాణ సంపద, శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించాలి. ఉత్సవాల పై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోతే జాగృతి తరపున జూలై 21, 22 తేదీల్లో శత జయంతి ఉత్సవాలు. దాశరథి చరిత్ర కాపాడుకోవాలి. శత జయంతి ఉత్సవాల పై ప్రభుత్వ తీరు దున్న పోతు మీద వర్షం పడ్డట్లు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సోయి మరచింది. ధాన్యం కొనుగోళ్ళు ఇప్పటికీ పూర్తి చేయలేదు" అని వ్యాఖ్యానించారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 06 :** బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు శనివారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.



## 76వ చిత్రానికి శ్రీకారం.. సంక్రాంతికి విడుదల!

కథానాయకుడు రవితేజ తన 76వ చిత్రాన్ని పట్టాలెక్కించారు. కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇది గురువారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం ఓ ప్రీలుక్‌ను విడుదల చేసింది. రవితేజ అందులో స్టైలిష్‌గా సూట్ ధరించి ఓ చేత్తో వైన్ బాటిల్.. మరో చేత్తో స్పానిష్ డిక్షనరీ పట్టుకుని తన ఎయిర్ క్రాఫ్ట్‌లో ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటున్నట్లుగా కనిపించారు. ఇది కిశోర్ – రవితేజల సిగ్నేచర్ స్టైల్‌లో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించేలా.. వినోదంతో నిండిన కుటుంబ కథా చిత్రంగా ముస్తాబు కానుంది. ఈ నెల 16నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలు కానుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకి ‘అనార్కలి’ అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. దీనికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: శ్రీకర్ ప్రసాద్, ఛాయాగ్రహణం: ప్రసాద్ మూరెళ్ల.



# పరివారిక్ మ్యాడ్‌నెస్ మొదలు

ప్రేమకు వయసుతో సంబంధం ఉందా? అంటే.. ‘లేదు.. వయసు కాదు మనసే ముఖ్యం’ అంటున్నారు బాలీవుడ్ విలక్షణ నటుడు పంకజ్ త్రిపాఠి, అదితీ రావ్ హైదరీ. వీరిద్దరేంటి? ప్రేమ గురించి మాట్లాడుకోవడమేంటని అనుకుంటున్నారా? ఇదంతా రాబోయే సినిమా ‘పరివారిక్ మనురంజన్’ కోసమే. పంకజ్, అదితీ జంటగా నటిస్తున్న చిత్రమిది. వరుణ్ వి.శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఫొటోలను పంచుకుంది చిత్రబృందం. “లైట్స్, కెమెరా.. పరివారిక్ మ్యాడ్‌నెస్ మొదలైంది. లఖ్‌నవూలో చిత్రీకరణ ప్రారంభమైంది. మునుపెన్నడూ చూడని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిద”ని వ్యాఖ్యలు జోడించింది. వయసుతో సంబంధం లేకుండా ప్రేమలో పడిన ఓ జంట చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని తెలిపాయి చిత్రవర్గాలు. ఈ సందర్భంగా అదితీ మాట్లాడుతూ.. “నేను స్క్రిప్ట్ చదివినప్పుడు నవ్వకుండా ఉండలేకపోయా. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తుంటాయి. ఊహించని మలుపులు, కామెడీతో అందరినీ మెప్పిస్తుందీ చిత్రం. పంకజ్‌తో కలిపి మొదటి సారి కలిసి పనిచేయడం సంతోషంగా ఉంద”ని చెప్పుకొచ్చింది. వినోద్ భానుశాలి, హిమాన్షు మెహ్రా నిర్మిస్తున్నారు.

## ‘కన్నప్ప’లో రజనీకాంత్‌ను తీసుకుందామనుకున్నా.. కానీ – మంచు విష్ణు



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు ‘కన్నప్ప’ . ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు విష్ణు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో.. ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. మోహన్‌బాబు పాత్ర కాంబినేషన్‌తో మరో క్యారెక్టర్ అనుకున్నామని, దాని కోసం రజనీకాంత్‌ని ఎంపిక చేద్దామనుకున్నానని తెలిపారు. కథకు సంబంధం లేకుండా ఆ ట్రాక్ ఎక్కువైపోతుందేమోనన్న రచయితల అభిప్రాయంతో ఆ పాత్రను తొలగించామని తెలిపారు. ప్రభాస్‌ను ఎందుకు తీసుకున్నామన్న సంగతి సినిమా చూశాక అర్థమవుతుందని అన్నారు. రెండు క్యారెక్టర్లలో ఏదో ఒకటి సెలెక్ట్ చేసుకోమంటే ప్రభాస్.. రుద్ర రోల్‌పై ఆసక్తి చూపారని చెప్పారు. ప్రభాస్‌ను శివుడి పాత్ర కోసం అనుకోలేదని ఓ ప్రశ్నకు బదులిచ్చారు.“ఈ సినిమాలోని ఓ పాట లిరికల్ వీడియోను విడుదలకు ముందు సెన్సార్‌కు పంపించాం. ‘కన్నప్ప’కు ప్రేమకథ ఉందనే ఆధారాలు ఏమున్నాయ్?’ అని సెన్సార్ నుంచి నాకు లెటర్ వచ్చింది. నేను ఆశ్చర్యపోయా. కన్నప్పకు భార్య నీల ఉందని సమాధానమిచ్చా” అని పేర్కొన్నారు. శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌బాబుతోపాటు మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, కాజల్ అగర్వాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## రోడ్డు ప్రమాదం.. ‘దసరా’ నటుడికి గాయాలు

మలయాళ నటుడు షైన్ టామ్ చాకో ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైంది. సేలం – బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో షైన్ టామ్ చాకో తండ్రి మృతి చెందినట్లు స్థానిక మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ ప్రమాద సమయంలో కారులో నటుడు, ఆయన తల్లి కూడా ఉన్నారు. వారికి తీవ్ర గాయాలు కావడంతో వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాత్రి వేళ ప్రత్యేక సెట్లో..



‘పెద్ది’గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో మరో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించుకుంది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో పూర్తిగా రాత్రి పూట సాగే ఈ షెడ్యూల్‌లో రామ్‌చరణ్‌పై కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది క్రీడా నేపథ్య అంశాలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. చరణ్ ఇందులో ఆట కూలీగా రా రస్టిక్ పాత్రలో కనిపించనున్నారు. ఇది వచ్చే ఏడాది మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి సంగీతం: ఏఆర్ రెహమాన్, ఛాయాగ్రహణం: ఆర్.రత్నవేలు.

## చీరకట్టులో మెస్మరైజ్ చేస్తోన్న సమంత.. ఫోటోలు వైరల్.. ఫ్యాన్స్ రియాక్షన్స్ ఇవే..



చీరకట్టులో మెస్మరైజ్ చేస్తోన్న సమంత.. ఫోటోలు వైరల్.. ఫ్యాన్స్ రియాక్షన్స్ ఇవే..

దుబాయ్ లో స్టార్ హీరోయిన్ సమంత సందడి చేసింది. ఓ జ్యువెలర్ బ్రాండ్ లాంచ్ సందర్భంగా కొత్త ఫొటోలను షేర్ చేసింది. చీరకట్టులో ఆమె తళుక్కుమని మెరిసిపోయింది. సమంత అందమైన ఎంబ్రాయిడరీ వర్క్‌తో ఉన్న లేత పసుపు రంగు చీరలో కనిపించింది. లుక్ కోసం లేస్ డిజైన్‌తో సరిపోయే పసుపు రంగు బ్లౌజ్‌ను జత చేసి, జుట్టును విప్పి ఎడను వైపుకు విదదీసింది.

**వింటేజ్ లుక్‌తో గ్లామర్:**

సమంత తన జుట్టును మృదువైన, భారీ అలలతో స్టైల్ చేసి, ఒక వైపుకు ఊపుతూ, ఆ లుక్ కు పాత హాలీవుడ్ గ్లామర్ వైబ్ ఇచ్చింది. జుట్టు యొక్క టెక్స్చర్ మరియు బౌన్స్ చీర యొక్క సున్నితమైన ఎంబ్రాయిడరీని కప్పివేయకుండా కంప్లీట్ న్యూ స్టైల్ ను తీసుకొచ్చింది.మరో ఫొటోలో హెూటల్ గది బాల్కనీలో సమంత ఆమె ఫోజులిచ్చింది. ఈ ఫొటోలను తన ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసుకుంది. ఈ ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ గా మారాయి. ఆమె లుక్ నచ్చి చీరకట్టులో ఎంత అందంగా ఉందో అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.మరో ఫొటోలో జ్యువెలరీ బ్రాండ్ నుంచి సర్టిఫికేట్ అఫ్ ప్రజెంటేషన్’గా బహుమతిగా ఇచ్చిన జ్ఞాపికను ఆమె పట్టుకుంది. ఈ ఫొటోలపై స్పందించిన ఓ అభిమాని ‘నిన్ను చూసి చాలా గర్వంగా ఉంది సామ్! నువ్వు ఎదగడం చూడటం చాలా ఆనందంగా ఉంది’ అని ట్వీట్ చేశాడు. ‘ఎప్పటికీ ఫేవరెట్. చాలా క్యూట్‌గా ఉంది’ అని మరో అభిమాని కామెంట్ చేశాడు.ఇదిలా ఉండగా సమంత ఇటీవలే ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ను ప్రారంభించి నిర్మాతగా మారింది. ఈ బ్యానర్ పై శుభం టైటిల్ తో ఫస్ట్ సినిమాను రిలీజ్ చేసింది. మే 9, 2025న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ జూన్ 13 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం సమంత రాజ్ అండ్ డీకే ‘రక్త్ బ్రహ్మండ్: ది బ్లడీ కింగ్ డమ్’, అలాగే తన సొంత బ్యానర్ లో ‘మా ఇంటి బంగారం’ సినిమాలు చేస్తోంది.

## కలయిక కుదిరేనా?



4కథానాయకుడు రామ్ కథల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నారు. ప్రస్తుతం ఆయన చేస్తున్న ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ ముగింపు దశకు చేరుకున్నప్పటికీ తదుపరి సినిమాపై స్పష్టత రాలేదు. అయితే ఇప్పుడీ అంశం ఓ కొలిక్కి వస్తున్నట్లు తెలుస్తోంది. ‘నిన్ను కోరి’, ‘మజిలీ’ లాంటి విజయంతమైన సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు శివ నిర్వాణ.. రామ్‌తో సినిమా చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ విషయమై చర్చలు మొదలైనట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఇది మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలోనే పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై మరింత స్పష్టత రానుంది. రామ్ ప్రస్తుతం మైత్రీ సంస్థలోనే ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ సినిమా చేస్తున్నారు. ఇది ఈ ఏడాది చివర్లో తెరపైకి రానుంది.